జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 3-2-2026 | పేజీలు : 10



# పుర పోరు పిరం

- నేడు నామినేషన్ల ఉపసంహరణ

**కరీంనగర్, ఫిబ్రవరి 2**

మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులే ప్రధానం కానున్నాయి. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు ఖర్చు చేసే స్థాయి ఉందా లేదా అని బేరీజు వేసుకుంటూ అభ్యర్థులను ఎంపిక చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో పురపాలిక ఎన్నికలు పిరంగా మారాయి. కొన్నిచోట్ల ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలు ఉన్నప్పటికీ సర్వేలో పనితీరు మెరుగ్గాలేదని పక్కకు పెడుతున్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లు కలిసివచ్చినా కోరుకున్న వార్డుల్లో టికెట్ రాకపోవడంతో మరోచోట నుంచి పోటీకి దిగాల్సి వస్తోంది. దీంతో ఇన్నాళ్లు తాము కష్టపడిన చోట కాకుండా వేరేచోట పోటీచేస్తే ఓట్లు వస్తాయా, రావా అనే తర్జనభర్జన పడుతున్నారు. జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో పలు వార్డుల్లో ఈ పరిస్థితి అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీల్లో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తి కావడంతో బీఫాం కోసం అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. కొన్ని పార్టీలను అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించినా మరికొన్ని పార్టీలు ఇంకా పూర్తిస్థాయిలో అభ్యర్థులను ప్రకటించలేదు. బీఫాం ఇవ్వకపోయినా స్వతంత్రంగా అయిన పోటీ చేసేందుకు సైతం అభ్యర్థులు సన్నద్ధం అవుతున్నారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియనుండ డంతో పాటు ఎన్నికల గుర్తులు సైతం అభ్యర్థులకు కేటాయించనుంది. ఇక ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆశావహులు ఖర్చులకు సైతం ఎలా డబ్బులు కూడబెట్టాలో వాటి ప్రయత్నంలో ఉన్నారు. జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో ఒక్కో అభ్యర్థికి 10 లక్షల రూపాయల నుంచి 15 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని అంచనాలు వేసుకుంటున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలంటే ప్రత్యర్థుల కంటే ఎక్కువ ఖర్చు పెట్టాలని అభ్యర్థులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో ఖర్చుల కోసం ఇప్పటికే పలువురు అభ్యర్థులు అప్పులు తీసుకురావడం, బంగారం బ్యాంకులో తాకట్టు పెట్టడం, భూములు, ప్లాట్లులు విక్రయించేందుకు వెనకడటంలేదని తెలుస్తోంది.

# ఇంటి పన్ను పెంపు ప్లాన్‌తో కాంగ్రెస్ మోసం

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, కబ్జాలే
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాక ఇంటి పన్ను పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. కరీంనగర్ కిసాన్ నగర్‌లోమున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ 28, 29, 30, 35, 36 వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కిసాన్ నగర్, కాపువాడ మారుతీ నగర్‌లో జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశాలకు వేలాది మంది ప్రజలు హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు.మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే ఇంటి పన్ను పెంచేందుకు కాంగ్రెస్ ప్రతిపాదనలు సిద్ధం చేసిందని చెప్పారు. 6 గ్యారంటీలు, మేనిఫెస్టో హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. మహిళలకు రూ.2500, స్కూటీలు, తులం బంగారం, పెన్షన్లు, ఉద్యోగాలు-ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు.గత రెండేళ్లుగా మున్సిపాలిటీలకు, కరీంనగర్ కార్పొరేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నయాపైసా ఇవ్వలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఖజానాలో డబ్బులు లేవని చెబుతున్నారని గుర్తు చేశారు.

మిగతా 8లో...

పకడ్బందీ ప్రణాళిక ప్రకారం శివరాత్రికి

# వసతులు కల్పించాలి



- సమన్వయంతో జాతర వేడుకలు విజయవంతం చేయాలి
- మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమన్వయ సమావేశం

మిగతా 3లో...

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

**-15 వార్డుల్లో విజయం సాధించి చైర్మన్ పదవి కైవసం చేసుకోవాలి**

**- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి**



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులలో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు ఘన విజయం సాధించి మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేయాలని మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాణి రుద్రమదేవి మాట్లాడుతూ.. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకుంటూ తామే అభివృద్ధి చేస్తున్నట్లు ప్రచారం చేయడం సరికాదని ధ్వజమెత్తారు. రాష్ట్రాల్లో జరిగే అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రతి బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కలిగించాలని సూచించారు. అలా చేస్తే గెలుపు సునాయాసమవుతుందన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల మధ్య పోటాపోటీ నెలకొందని తెలిపారు. పార్టీ అధిష్టానం ఎవరికైతే బీ--ఫారం కేటాయిస్తుందో వారు ఎన్నికల బరిలో నిలవాలని, అవకాశం రానివారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి వార్డులో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు సమిష్టిగా ప్రచారం నిర్వహించేందుకుసిద్ధంగాఉన్నాయనితెలిపారు. అధైర్యపడకుండా ముందుకు సాగితే విజయం బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ను ఆహ్వానించి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి రాజమౌళి గౌడ్, రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, జిల్లా ఎన్నికల కన్వీనర్ మీసా అర్జున్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్, కాసగోని నిర్మల, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కుకట్ల నాగరాజు, మిట్టపల్లి ప్రవీణ్, రాజేంద్ర ప్రసాద్, 15 వార్డుల బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక రైతులకు ఇంటి నుంచే యూరియా బుకింగ్ సౌకర్యం

**రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల బుకింగ్ యాప్ ప్రారంభం -- ఏఎంసీ డైరెక్టర్ సునీల్**



**వీణవంక, ఫిబ్రవరి 2 ( ప్రజాజ్యోతి ):** వీణవంక మండల రైతులు తమ ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునే సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత యాసంగి పంట కాలానికి సంబంధించి రైతుల పట్టాదారు పాస్‌బుక్‌లో ఉన్న భూమి విస్తీర్ణాన్ని ప్రామాణికంగా తీసుకొని, వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు యూరియా బస్తాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ పంట కాలంలో రైతులు ఇప్పటికే కొనుగోలు చేసిన యూరియా బస్తాలను లెక్కలోకి తీసుకొని, యాప్‌లో అర్హత కలిగిన మొత్తం బస్తాల నుంచి ఇప్పటికే కొనుగోలు చేసిన బస్తాలను మినహాయించి, మిగిలిన అర్హత బస్తాలనే రైతులకు అందజేస్తామని స్పష్టం చేశారు. భూమి విస్తీర్ణానికి సరిపడే లేదా అంతకంటే ఎక్కువ యూరియా బస్తాలను ఇప్పటికే కొనుగోలు చేసి ఉంటే, యాప్‌లో బుకింగ్ చేసినప్పటికీ అర్హతకన్నా ఎక్కువ బస్తాలను ఇవ్వడం జరగదని ఆయన తెలిపారు. రైతులు తమ భూమి విస్తీర్ణాన్ని నిర్ధారించేందుకు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్‌ను లేదా యాప్‌లో చూపబడే విస్తీర్ణ వివరాలను యూరియా విక్రయ కేంద్రాల్లో చూపించాల్సి ఉంటుందని సూచించారు. వరి పంట సాగు చేసిన భూమికి ఎకరాకు 2.5 యూరియా బస్తాలు, మొక్కజొన్న పంటకు ఎకరాకు 4 బస్తాల చొప్పున పంట పూర్తికాలానికి యూరియా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విధానాన్ని రైతులు గమనించి, యూరియా అమ్మకందారులకు సహకరించాలని ఆయన కోరారు.

# జాతీయ రహదారి నిర్మాణంతో కొత్తగట్టు గ్రామానికి ఇబ్బందులు

**శంకరపట్నం, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో జాతీయ రహదారి నిర్మాణం కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గ్రామసర్పంచ్‌మాడసుజాతరాజిరెడ్డివెల్లడించారు. గ్రామపంచాయతీ కార్యాలయం స్పష్టంగా కనిపించకపోవడం, స్మశాన వాటికకు సరైన దారి లేకపోవడం, గ్రామంలోకి వెళ్లేందుకు యూటర్న్ సౌకర్యం లేకపోవడం వంటి సమస్యలు నెలకొన్నాయని తెలిపారు. ఈ కారణంగా రోజువారీ జీవనంలో ఇబ్బందులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో పాటు గ్రామ సర్పంచ్ కూడా సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# బీఆర్ఎస్ పార్టీ యాదవులకు క్షమాపణ చెప్పాలి

**యాదవ్ సంఘం సభ్యులు**



**ఎల్లారెడ్డిపేట జనవరి 2( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోబిటిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం నాడు గొర్రె తలకాయ పెట్టి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. దానివలన యాదవుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని బొప్పాపూర్ యాదవ సంఘం సభ్యులు సమావేశమై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఖండించారు బిఆర్ఎస్ పార్టీ సభ్యులు తమను చిన్నచూపు తోఇలాంటి సంఘటన జరుగుతున్నాయి. ఇక ముందు సహించేది లేదని ఒక ప్రకటనలో తీవ్ర అభ్యంతరం చెప్పారు. ఈ సమావేశంలో బొప్పాపూర్ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్యలపై సమీక్ష సమావేశం

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి) :** సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తాగునీటి



సమస్యలు, ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్య పెంపు, టాక్స్ కలెక్షన్, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివ్యదర్శనరావు మాట్లాడుతూ, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈరోజు నుంచి 20 రోజులపాటు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి తాగునీటి సరఫరా పరిస్థితి, నల్ల కనెక్షన్లు, బోర్‌వెల్లు, రిపేర్ల అవసరం తదితర వివరాలను సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ సమగ్ర నివేదిక రూపొందిస్తారని పేర్కొన్నారు. అలాగే ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కనీసం 100 మంది కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు, కార్యదర్శులను కోరారు. పథక అమలులో నిర్లక్ష్యం వహించకుండా పనుల కల్పనతో పాటు కూలీలకు సమయానికి ఉపాధి కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామల సర్పంచులు కార్యదర్శులు పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఇన్‌ట్రా బల్క్ వాటర్ సప్లై సహాయ ఇంజనీర్లు, పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీర్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ భావం

**సీఎం కప్ మండల స్థాయి పోటీల ప్రారంభం**

**శంకరపట్నం, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం



మండలంలోని కేశపట్నం ఉన్నత పాఠశాల మైదానంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలింపిక్స్‌లో తెలంగాణకు ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టం ముందు అందరూ సమానులే

### పులి ఆంజనేయులు గౌడ్

**కరీంనగర్, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా నిన్న సిట్ అధికారులు కేసీఆర్‌ను విచారించడాన్ని తెలంగాణ ప్రజలను అవమానించినట్లేనని బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు.




డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, “దొంగలే దొంగ దొంగ అన్నట్టుగా బీఆర్ఎస్ నేతల పరిస్థితి ఉంది. సిట్ అధికారుల ముందుఎవరైనాఒకటే. కేసీఆర్‌నుప్రశ్నిస్తేతెలంగాణనుప్రశ్నించినట్టా”అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎవరినైనా ప్రశ్నించే హక్కు చట్టానికి ఉందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ముందు చట్టం ముందు అందరూ సమానులేనని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు నష్టం జరిగితే అదే తెలంగాణకు నష్టం జరిగినట్టుగా ప్రచారం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేక మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. “ఉక్కిరిబిక్కిరి అవ్వడానికి ఇది సినిమా హాల్ కాదు” అంటూ విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని చూసి తెలంగాణ ప్రజలు నివ్వెరపోయారని, ప్రజాకవి గద్దర్, ప్రొఫెసర్ కోదండరాం వంటి ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది బీఆర్ఎస్ నేతలేనని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు.

## సుభాష్ నగర్ అభివృద్ధే లక్ష్యం

### ఇంటింటా ప్రచారంలో భాకం సాయి కిరణ్ యాదవ్

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి):**
సుభాష్ నగర్ కాలనీని సమగ్రంగా అభివృద్ధి చేసి ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని సుల్తానాబాద్ మున్సిపల్ ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి భాకం సాయి కిరణ్ యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం సుభాష్ నగర్ కాలనీలో ఆయన నిర్వహించిన ఇంటింటా ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కాలనీలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడిన భాకం సాయి కిరణ్ యాదవ్, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. కౌన్సిలర్‌గా ఎన్నికైతే సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తానని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఇంటింటా ప్రచారంలో మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి ఘన స్వాగతం పలికారు. సుభాష్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తోందని, ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గట్టి మద్దతు ఇస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నేతృత్వంలో సుభాష్ నగర్ కాలనీ అభివృద్ధికి అవసరమైన నిధులు తెచ్చి, పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని భాకం సాయి కిరణ్ యాదవ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మున్సిపల్ స్థాయిలో పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని, వార్డులోని ప్రతి సమస్యను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతానని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులతో ఈసారి భారీ మెజార్టీతో గెలిచి, ఆరో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .



## పకడ్బందీ ప్రణాళిక ప్రకారం శివరాత్రికి వసతులు కల్పించాలి

**-సమన్వయంతో జాతర వేడుకలు విజయవంతం చేయాలి**

**-మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమన్వయ సమావేశం**



**రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి ఫిబ్రవరి – 02 (ప్రజాజ్యోతి):**
మహా శివరాత్రి జాతరకు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల అధికారులు వసతులు కల్పించాలని జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూవేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ ఆలయం దాకా, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో మరమ్మత్తులు, నిర్మాణాలు, హెలిప్యాడ్ వద్ద, ఇతర చోట్ల బారికేడింగ్ పక్కా ప్రణాళిక పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ ఏడాది 600 బస్సులు ఏర్పాటు చేస్తామని, ఇంకా భక్తుల రద్దీకి అనుగుణంగా వాహనాలు అందుబాటులో పెడుతామని ఆర్టీసీ ఆర్ఎం తెలిపారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టులో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆద్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ, ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు అల్పాహారం చక్కటి వాతావరణంలో కల్పించాలని సూచించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని, వేములవాడ ఏరియా హాస్పిటల్, సిరిసిల్ల జీజీహెచ్ వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్ని మాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. నాంపల్లి వద్ద భక్తుల రద్దీ నియంత్రణ, ఏర్పాట్ల కల్పనకు ఇద్దరు అధికారులను నియమించామని వివరిం చారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. వేములవాడలో లాడ్జ్ లలో అద్దెలు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. జాతరలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగిం చకుండా చూడాలని, క్యూ లైన్ల వద్ద తాగునీటిని స్టీల్ గ్లాస్ లలో ఇవ్వాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. వచ్చిన భక్తులు దర్శనం, క్షేమంగా వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. జాతరకు సంబందించిన పనులన్నీ రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. **ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు:ఎస్పీ మహేష్ బీ గితే:** మహా శివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బీ గితే తెలిపారు. సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ భద్రత చర్యలు పర్యవేక్షిస్తామని వివరించారు. తిప్పాపూర్ బస్సు స్టాండ్, ఇతర బస్సు స్టాండ్, రద్దీ ప్రదేశాల్లో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారికి ఏకాంత సేవలు, పూజలు కొనసాగుతాయని ఆలయ అర్చకుడు చంద్రగిరి శరత్ తెలిపారు. భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర, స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో అందిస్తారని వెల్లడించారు. సమావేశంలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓలు రాధాబాయి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్నకేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు

### సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ విమర్శించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ నగరానికి ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ 2026--27లో కరీంనగర్ జిల్లాకు అన్యాయం జరిగిందని, స్మార్ట్ సిటీ నిధులు కూడా రాలేదన్నారు. జాతీయ జెండా, పార్క్ వంటి అభివృద్ధి పనులు కెసీఆర్ హయాంలోనే మున్సిపల్ నిధులతో చేపట్టామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు, వృద్ధులకు ఇచ్చిన



హామీలు అమలు కాలేదని విమర్శించారు. అబద్ధపు ప్రచారాలకు ప్రజలే తగిన సమాధానం ఇస్తారని సర్దార్ రవీందర్ సింగ్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆదేశాల మేరకే మల్కాపేట రిజర్వాయర్ ద్వారా నీళ్లు విడుదల

## ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య



**కోనరావుపేట: ఫిబ్రవరి.02(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకే మల్కాపేట రిజర్వాయర్ ద్వారా నీళ్లు విడుదల చేశామని కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు భూగర్భ జలాలు అడుగంటకముందే నీటిని విడుదల చేసినట్లయితే రైతులు హర్షం వ్యక్తం చేస్తారని తెలుపడంతో ఈరోజు నాగారం పల్లిమక్త సుద్దాల రామన్నపేట గ్రామాల రైతులు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారని అలాగే చేన్నరాయుడు కుంటలోకి ఈఈ కిషోర్ ,జేఈ సాగర్ నీటిని విడుదల చేశారని తెలిపారు నీటి విడుదల చేయాలని ప్రభుత్వ విప్ కు తెలుపగానే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కు ఆదేశాలు జారీ చేయడంతో ఎఎంసీ వైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# సనుగుల పాఠశాలను సందర్శించిన జిల్లా అధికారి

**వేములవాడ,ఫిబ్రవరి,2:ప్రజా జ్యోతి.** చందుర్తిమండలం,సనుగుల,గ్రామంలోని,ప్రాథమికపాఠశాలనుం ాజన్నసిరిసిల్లజిల్లావిద్యాశాఖసెక్టోరియల్అధికారి,1,దబ్బెడ.హను మండ్లు,సందర్శించిపాఠశాలపనితీరును,తరగతిగదులు,బోదన,కా ర్యక్రమాలను,ఉపాధ్యాయిని,,ఉపాధ్యాయులపనితీరును,పర్యవేక్షిం చి,పరిశీలించితగుసూచనలుసలహాలుచేశారు....సర్వశిక్షఅభియా న్లోభాగంగా,విద్యాబోధనలోసాంకేతికతనుజోడించి,బోధనామెరు గుపరచడానికికృషిచేయాలని,దీంట్లోభాగంగాపాఠశాలకు,మంజూ రుఅయినఇంటారాక్టివ్పానెల్బోర్డును,అమర్చుటకుకావాల్సిన,సదు పాయాలుకల్పించడానికిఅనువైనతరగతి గది పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్లపై సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది కి సూచనలు చేశారు... ఇట్టి కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్,సంబంధించినసిబ్బందిహరీష్,కార్తిక్,లుదబ్బెడ.హనువ ంండ్లువెంటఉన్నారు.ఇట్టికార్యక్రమంలోసెక్టోరియల్అధికారిదబ్బెడ .హనుమండ్లు,,పాఠశాలప్రధానోపాధ్యాయులు,కటుకూరి.ముఖేష్,



ఉపాధ్యాయులుకోరెపు శ్రీనివాస్ మరియు సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసేడు పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**జమ్మికుంట, ఫిబ్రవరి02 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు సోమవారం సిరిసేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్, ప్రారంభించారు.. గ్రామీణ ప్రాంతా యువతి యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే సీఎం కప్పు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయిలో క్రీడలు ఉంటాయని తెలిపారు. యువత ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి క్రీడల వైపు ఆసక్తి చూపాలని దీంతో దేహదారుఢ్యం పెరగడంతో పాటు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. సీఎం కప్ క్రీడలలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ బాలురు--బాలికల పోటీలు నిర్వహించారు.. వాలీబాల్ లో మొదటి విజేతగా ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో సిరిసేడు జట్టు నిలిచిందని, కోకో కోకో క్రీడలో సిరిసేడు జట్టు మొదటి విజేతగా ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో కబడ్డీలో



ఇల్లందకుంట మొదటి స్థానం మల్యాల ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. విజేతలకు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్,తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్,సిరిసేడు సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల-కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఎస్ సి జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసినట్లు తెలిపారు.

# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన కేంద్ర ప్రభుత్వం

## ఏ. ఐ. ఎస్. బి రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :** బిజెపి కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని ఏఐఎస్బి రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిడిపి వాటా ప్రకారం కేటాయించాల్సిన నిధులు కూడా కేటాయించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కేంద్రీయ ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేసే విధంగా వాళ్లకు అనుమతులు కల్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యారంగానికి నిధులు కేటాయించకుండా కార్పోరేట్లకు పెద్దపీట వేశారని దుయ్యబట్టారు. జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం విద్యపై జిడిపిలో 6% నిధులు కేటాయిస్తామని చెప్పారని కానీ ఆ నిధులు ఏమాత్రం కేటాయించలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమైందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో అనిల్ గౌడ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# డీఏఓ ఆకస్మిక తనిఖీ



**శంకరపట్నం, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని మహాలక్ష్మి ఫర్టిలైజర్ షాప్లో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ-పాస్ మిషన్ ద్వారానే రైతులకు అవసరమైన ఎరువులు విక్రయించాలని డీలర్లకు సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. నియమాలు పాటిస్తూ ఎరువుల విక్రయాలు జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డీలర్లను ఆదేశించారు.

# మహాశివరాత్రి జాతర ఆహ్వాన వాల్ పోస్టర్ల ప్రారంభం



**వేములవాడ,ఫిబ్రవరి,2: ప్రజాజ్యోతిః** . వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మరియు అనుబంధఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రాబోయే మహాశివరాత్రిజాతరసందర్భంగాఆహ్వానవాల్,పోస్టర్లనుతెలంగాణవ్యాప్త ంగాఅతికించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఫిబ్రవరి 14, 15, 16 తేదీలలోజరగనున్నమహాశివరాత్రిజాతరకుసంబంధించితొలి,వాల్పోస్టర్ ను ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ ప్రారంభించారు. ఈ జాతరకురాష్ట్రంనలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్ననేపథ్యంలో,జాతరవివరాలుభక్తులకుతెలియజేసేందుకు వాల్ పోస్టర్ల ద్వారాప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సభాస్థలి పరిశీలన

**చొప్పదండి, ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి):** ఈ నెల 5వ తేదిన చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సోమవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి సభా స్థలిని శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సామాన్య ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుద్దాల లో ఉచిత పశువైద్య శిబిరం



**కొనరావుపేట: ఫిబ్రవరి.03(ప్రజా జ్యోతి):**
పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కొనరావుపేట మండలం లోని సుద్దాల గ్రామంలో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, డాక్టర్ సాహితీ మాట్లాడాతు.. పాడి పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సరైన సమయంలో చికిత్స అందించడం వల్ల పాడి దిగుబడి పెరుగుతుందని సూచించారు. ఈ శిబిరంలో 20 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి, వ్యాధి లక్షణాలు ఉన్న పశువులకు అవసరమైన చికిత్స అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 15 చిన్న దూడలకు నట్టల మందు తాగించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి అభిలాష్, గోపాల మిత్ర సూపర్వైజర్ జవ్వాజి రాములు, గోపాలమిత్రులు కోలే శ్రీకాంత్, అబ్బసాని దినేష్, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జమ్మికుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం

**జమ్మికుంట, ఫిబ్రవరి02 ( ప్రజాజ్యోతి ):**
కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ దాసరి రాజేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్‌కు అనుబంధంగా మారినట్లు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టీ వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్‌గా ఎండి ఖాజా



మొయినుద్దీన్, కార్యదర్శిగా ఎస్ మల్లేశం, కోశాధికారిగా టీ విద్యాసాగర్ ఎన్నికయ్యారు. సమావేశంలో పలువురు రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

## పశువైద్య సేవల కేంద్ర ప్రారంభం

### సర్పంచ్ మోతే కనకయ్య

**ధర్మారం,ఫిబ్రవరి2(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి గ్రామంలో పశువుల ఆరోగ్య సంరక్షణను మరింత మెరుగుపర్చే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పశువైద్య సేవల కేంద్రాన్ని శనివారం గ్రామ సర్పంచ్ మోతే కనుకయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కనకయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణ రైతుల జీవనాధారంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.పశువులకు తక్షణ వైద్య సేవలు అందుబాటులోకి రావడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని అన్నారు. పశువుల పెంపకం దారులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతె కావ్య వెంకటస్వామి, వార్డు సభ్యులు, వెటర్నరీ వైద్యులు డాక్టర్ అజయ్, అసిస్టెంట్ రాజేందర్, హైదరాబాద్ పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



## 26 వార్డు కౌన్సిలర్ గా సిర్రం శిరీష - ప్రసాద్ యాదవ్ ను గెలిపించి తీసుకువస్తాం

**వేములవాడ, ఫిబ్రవరి, 2:ప్రజాజ్యోతి:**
వేములవాడ పట్టణం లోని 26వ,వార్డు, నామినేషన్, వేసిన, ముప్పిడి. లహరిక, సిర్రం. శిరీష, సోమవారం, రోజున, ప్రభుత్వ విప్, ఆది. శ్రీనివాస్,ఆధ్వర్యంలో, రాజీ పద్దారు,ఇరువురు, కాంగ్రెస్, అభ్యర్థులు గా, నామినేషన్, వేశారు,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి హామీ ఇచ్చిన ముప్పిడి. శ్రీనివాస్, ముప్పిడి. శ్రీధర్,పొంచేటి. శంకర్. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన మేరకు, అలాగే పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన అందరం కలిసి అభ్యర్థి గెలుపు కోసం చేస్తామని మాట ఇవ్వడం జరిగింది.వేములవాడపట్టణంలో,రాజన్నఆలయం,అభివృద్ధిచెందు తున్నాయి, గత పదేళ్ల వేములవాడ అభివృద్ధి చూడండి, రెండేళ్ల ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధిని చూసి, కాంగ్రెస్ పార్టీ, నిర్ణయం చేసిన, అభ్యర్థి ని, గెలిపించలని కోరారు.ఈ సారి మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగుర వేయడం ఖాయం. 26 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గాసిర్రం శిరీష - ప్రసాద్



యాదవ్‌గెలిపించాలని వార్డు ప్రజలను కోరుతున్నాము,ఎమ్మెల్యే అది శ్రీనివాస్ నాయకత్వంలో మేము 26,వ వార్డ్, ను అభివృద్ధి చేస్తాం.కార్యక్రమం లో, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కనికరపు. రాకేష్ పాల్గొన్నారు..

## బిజెపి కార్యాలయంలో రాణి రుద్రమనీ శాలువాతో సత్కరించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):**
రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం సుల్తానాబాద్‌కు విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సుల్తానాబాద్ మున్సిపల్ ఇంచార్జ్ రాణి రుద్రమదేవికి బీజేపీ నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు.స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ రాణి రుద్రమదేవికి శాలువా కప్పి సాదరంగా సత్కరించారు. పార్టీని బలోపేతం చేయడంలో ఆమె చేస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రీ సంజీవరెడ్డి నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## కొరపల్లి పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

### క్రీడలు ప్రారంభించిన తహశీల్దార్ వెంకట్ రెడ్డి

**జమ్మికుంట,ఫిబ్రవరి02( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం కొరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తహశీల్దార్ వెంకట్ రెడ్డి హాజరై, మండల విద్యాధికారి హేమలత కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతా యువతి యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయిలో క్రీడలు ఉంటాయని తెలిపారు. యువత ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి క్రీడల వైపు ఆసక్తి చూపాలని దీంతో దేహదారుఢ్యం పెరగడంతో పాటు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. మండల




స్థాయి లో ఎంపికైన వారు నియోజకవర్గస్థాయిలో ఆడుతారని మండల విద్యాధికారి హేమలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ కేతిరి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో శంకర్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత, పిడి శ్రీనివాస్, రేణుక, ప్రేమలత, ఉమ, మంగ, అప్ప, కృష్ణవేణి, ఓం ప్రకాష్, భగత్, పాల్గొన్నారు.

## నీరుకుల్లా సమ్మక్క-సారలమ్మ హుండీ లెక్కింపు

### రూ.21 లక్షలకుపైగా ఆదాయం

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్లా గ్రామంలో కొలువైన శ్రీ సమ్మక్క-సారలమ్మ ఆలయంలో నిర్వహించిన శ్రీసమ్మక్క--సారలమ్మ జాతర--2026 సందర్భంగా సమర్పించిన హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో. , ఉత్సవ కమిటీ చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్ పర్యవేక్షించారు.హుండీ లెక్కింపులో మొత్తం రూ.21,00,988 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఇందులో నగదు రూపంలో రూ.2,100, వేలముల ద్వారా రూ.5,80,332, టికెట్ల విక్రయాల ద్వారా రూ.3,10,870 వచ్చాయని తెలిపారు. ఇతర రూపాల్లో కలిపి మొత్తం ఆదాయం రూ.12,07,686గా నమోదైనట్లు పేర్కొన్నారు.అలాగే భక్తులు సమర్పించిన కానుకలలో మిశ్రమ బంగారం 1 కిలో 700 గ్రాములు, వెండి 375 గ్రాములు లభించినట్లు వెల్లడించారు.భక్తుల విశేష ఆదరణతో జాతర ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించబడిందని తెలిపారు. హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులకు వినియోగిస్తామని చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్ పేర్కొన్నారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరిన బీసీ ఉద్యమ నేత శ్రీధర్ రాజు

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2( ప్రజాజ్యోతి):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశి పెద్ది శ్రీధర్ రాజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. సోమవారం కరీంనగర్‌లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జోజి రెడ్డి మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా బీసీ వర్గాల సంక్షేమానికి శ్రీధర్ రాజు చేసిన సేవలను ప్రశంసిస్తూ, పార్టీలో ఆయనకు తగిన స్థానం కల్పిస్తామని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 63వ డివిజన్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా శ్రీధర్ రాజును ప్రకటించారు. శ్రీధర్ రాజు మాట్లాడుతూ 63వ డివిజన్‌లో సింహం గుర్తు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



అతికం రాజశేఖర్ గౌడ్, ముత్యాల విజయ్‌కుమార్, నాయకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంగంపల్లి పదో వార్డు సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

## బిఆర్‌ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కేడం వెంకట వరలక్ష్మి--కిషోర్ ఇంటింటా ప్రచారం

**పెద్దపల్లి ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి) :** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లి పదో వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు కేడం వెంకట వరలక్ష్మి--కిషోర్‌లు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. “మాట ఇస్తే తప్ప అవకాశం ఇవ్వండి... గెలిపిస్తే పదో వార్డును అన్ని రంగాల్లో ముందుండేలా అభివృద్ధి చేస్తాం” అంటూ ప్రజలకు భరోసా ఇస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని ప్రతి వీధి, ప్రతి కాలనీని సందర్శిస్తూ స్థానిక ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా వింటూ, వాటికి ప్రాధాన్యత క్రమంలో శాశ్వత పరిష్కారాలు చూపిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సేవ, పారదర్శకతే తమ అజెండా అని స్పష్టం చేశారు. అభ్యర్థులు మాట్లాడుతూ... పదో వార్డులోని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ, నిరంతర తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధిదీపాల ఏర్పాటు వంటి అంశాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి ప్రతి ఇంటికీ కనిపించేలా పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి కేడం వెంకట వరలక్ష్మి--కిషోర్ మాట్లాడుతూ,“ప్రజలే మా బలం... ప్రజల అవసరాలే మా



ప్రణాళిక. మమ్మల్ని గెలిపిస్తే రంగంపల్లి పదో వార్డును అభివృద్ధిలో ముందుండే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాం. మాటకు కట్టుబడి పనిచేసే కౌన్సిలర్‌గా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాం” అని స్పష్టం చేశారు. అలాగే తమ కుటుంబం అనేక సంవత్సరాలుగా ప్రజాసేవలో భాగస్వామ్యమై ఉందని గుర్తు చేశారు. తమ తండ్రి రామస్వామి, తల్లి మీరాబాయి కే.ఎన్. ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు. ప్రజలతో ఏర్పడిన ఆత్మీయ అనుబంధం, సేవాభావమే తమ రాజకీయ ప్రస్థానానికి బలమని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, యువత సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తామని అభ్యర్థులు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు. రంగంపల్లి పదో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారానికి విశేష స్పందన లభిస్తోందని పార్టీ శ్రేణులు వెల్లడించాయి.

# చెల్పూర్ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు



**జమ్మికుంట,ఫిబ్రవరి02( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడాలు సోమవారం ప్రారంభించారు. ఎంపీడీఓ సునీత, అధికారుల ఆదేశాల మేరకు పాఠశాల ఇంచార్జ్ మమత ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతా యువతి యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయిలో క్రీడలు ఉంటాయని తెలిపారు. యువత ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి క్రీడల వైపు ఆసక్తి చూపాలని దీంతో దేహదారుఢ్యం పెరగడంతో పాటు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. మండల స్థాయి లో ఎంపికైన వారు నియోజకవర్గస్థాయిలో ఆడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సారయ్య ఫిజికల్ డైరెక్టర్లు రేణుక, సత్యానందం, రాజు, భాగ్యలక్ష్మి, అఖిల, అనిల్ కుమార్, వెంకటస్వామి పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## ఎంపీడీవో కలికోట రామ్మోహన్ చారి



**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరిరెండు (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి . సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో సీఎం కప్పు మండల స్థాయి. పోటీలను .ఆయన సోమవారం రోజున ప్రారంభించారు కోకో .కాబట్టి. క్రీడా పోటీల్లో గెలుపొందిన. విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు... ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిరిమల్ల మహేష్ .పాఠశాల ప్రధానోపాధ్యాయులు .సునీత. ఉపాధ్యాయులు కుమారు. ప్రశాంత్ రెడ్డి. దుర్గాప్రసా దు. సెక్రటరీ ప్రసాద్ ఉపాధ్యాయ బృందం .క్రీడాకారులు. తదితరు.లు పాల్గొన్నారు.

# జనసేన అభ్యర్థులకు బీ-ఫారంల అందజేత



**జమ్మికుంట, ఫిబ్రవరి02 (ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున బరిలో ఉన్న ఇద్దరి అభ్యర్థులకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన ఇంచార్జ్ ఆర్‌కే సాగర్ ఆదేశాల మేరకు పార్టీ బీ-ఫారం లనుహుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పల్లె మహేష్ గౌడ్,దేవి శ్రీనివాస్.. గట్టు నారాయణ చేతుల మీదుగా అందజేశారు..ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు తమదైన మార్కు చూపి ప్రజల మద్దతుతో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.. రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

**జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 2 ,ప్రజా జ్యోతి..**

జగిత్యాల కాంగ్రెస్ టికెట్ల వివాదం క్రమంగా ముదురుతోంది ,మున్సిపల్ ఎన్నికలవేళ కాంగ్రెస్ టికెట్లపై అసంతృప్తి తారస్థాయికి చేరింది, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటి వద్ద ఓ కార్యకర్త ఆత్మహత్యకు ప్రయత్నించడం సంచలనంగా మారింది, మాజీమంత్రి అనుచరుడు, 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా టికెట్ ఆశించిన బోల్లి శేఖర్ అనే కార్యకర్త డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించడం జగిత్యాల కాంగ్రెస్లో ఒక్కసారిగా కలకలం రేపింది, సంజయ్ కుమార్ వర్గానికి టికెట్లు కేటాయింపులు జరుగుతాయన్న ప్రచారంతో మన స్థాపానికి చెంది ,టికెట్ రాదని భావించి ,డీజల్ పోసుకున్నారని పలువురు కార్యకర్తలు తెలిపారు, అక్కడే ఉన్న నాయకులు అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది,



# ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**తిమ్మాపూర్ ఫిబ్రవరి 2 ( ప్రజాజ్యోతి ):** ప్రజా సంక్షేమం లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. సోమవారం కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి తరఫున ఆయన ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి పలకరించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ఏమిటో చేసి చూపించిందన్నారు.

అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోపు మల్లారెడ్డి గురించి తెలియని వారు ఈ డివిజన్ లో ఉండరని, మల్లారెడ్డిని గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మాజీ డివిజన్ కార్పొరేటర్ సల్ల రవీందర్ తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన గుంతకు మరమ్మత్తులు




**ధర్మారం,ఫిబ్రవరి2(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం శాయంపేట గ్రామంలో స్మశాన వాటిక రహదారి పక్కన ఏర్పడిన ప్రమాదకర గుంత వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామ శివారులోని ప్రధాన రహదారి వెంట ఉన్న గుంత ప్రమాదకరంగా మారింది. దీంతో ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి ట్రాక్టర్ ద్వారా రాళ్లు,మట్టిని పోసిగుంతను పూడ్చేశారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టిన సర్పంచ్ కి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఆకునూరి మల్లేశం, బొమ్మగాని సాక్షిత మహేష్ ఉన్నారు.

## ప్రచారంలోదూకుడుపెంచిన,బిజేపీ అభ్యర్థి.మామిండ్ల. అమర్ష లక్ష్మిరాజం

**వేములవాడ, ఫిబ్రవరి,2: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లోని 26వ, వార్డ్, బీజేపీ పార్టీ అభ్యర్థి, మామిండ్ల. అమర్ష లక్ష్మి రాజం సోమవారం, రోజున, ఉదయం నుండి, సాయంత్రం వరకు గడప, ,ప్రచారంచేయుచు,ముందుకుదూసుకుపోతున్నారు.కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం, ప్రవేశపెట్టిన, పథకలను, చెప్పుచు, నేను మీయింటి బిడ్డలాగా, పనిచేస్తాను, నన్ను అందరించి ఓటు వేయండి. 5సంవత్సరలు, మన వార్డ్లోమీ అందరి కష్ట సుఖల్లో, మీకు అన్నివిధాలసేవ చేస్తాను,అని అన్నారు. ఆమె వెంట, బీజేపీ సీనియర్, నాయకులు,అన్నం.నర్సయ్య,మామిండ్ల.మల్లయ్య,మేడారం.వినయ్,మామిండ్ల.లక్ష్మిరాజం,బీజేవైఎం,పట్టణకార్యదర్శి,వెలిచాల.సాగర్,మామిండ .వేణు,పెరుగు.జలందర్,మామిండ్ల.ప్రశాంత్,మామిండ్ల.జలందర్,మామిండ్ల.పర్సరాములు,తదితరులు పాల్గొన్నారు...



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరానికి నయా పైసా తేలే

- బీఆర్ఎస్ విజయం రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపుతుంది
- ఈ ఎన్నికల్లో కూడా మేయర్ పీఠం కైవసం చేసుకుంటాం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 2( ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి మేయర్ పీఠం కైవసం చేసుకుంటే ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద పడుతుందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని శ్వేత హోటల్లో బీఆర్ఎస్ పార్టీ 66 డివిజన్ల ఇన్చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గంగుల కమలాకర్తో పాటు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై డివిజన్ ఇన్చార్జీలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత రెండేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్కు రెండు రూపాయలు కూడా తీసుకురాలేదని విమర్శించారు. రాబోయే మూడేళ్లలో కూడా అభివృద్ధి సాధ్యం కాదని ప్రజల్లో అవగాహన పెరిగిందని, ప్రజలు బీఆర్ఎస్కు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, పదేళ్ల పాలనలో దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందన్న నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు. టీఆర్ఎస్ పాలనలో ఎలాంటి పొత్తులు లేకుండా కరీంనగర్ మేయర్ పీఠాన్ని పార్టీ కైవసం చేసుకున్న చరిత్ర ఉందని, ఈసారి కూడా అదే రీతిలో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ నగరంలో 90 శాతం రోడ్లు పూర్తయ్యాయని, అనేక అభివృద్ధి ప్రాజెక్టులు తీసుకొచ్చామని తెలిపారు. ఉత్తర తెలంగాణలో కరీంనగర్కు ప్రత్యేక చరిత్ర ఉందని, ఇక్కడినుంచే కేసీఆర్ ఉద్యమం ప్రారంభమై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. కరీంనగర్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తే రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పు వస్తుందని అన్నారు. ప్రతి డివిజన్ ఇన్చార్జి కష్టపడి పని చేయాలని సూచిస్తూ, పార్టీ కష్టకాలంలో తోడుగా నిలిచిన కార్యకర్తలను బీఆర్ఎస్ ఎప్పుడూ ఆదరిస్తుందని చెప్పారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీఆర్ఎస్కు దక్కించుకుందామని పిలుపునిచ్చారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ 60 మంది అభ్యర్థులకు బీఫామ్లు ఇచ్చిందని, ఒక్కో డివిజన్లో ఒక్కరే పోటీలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల్లో మాత్రం బీఫామ్ ఎవరికిస్తారో తెలియక అంతర్గత కలహాలు జరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత, చట్టబద్ధతను నిలబెట్టే కీలక వృత్తి చార్టెర్డ్ అకౌంటెంట్

**జిల్లా చార్టెర్డ్ అకౌంటెంట్ అసోసియేషన్ అధ్యక్షులు రామిడి సంతోష్**



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 2( ప్రజా జ్యోతి ):** సోమవారం రోజున సెక్రటరీ బేక్కంటి అజయ్ తో కలిసి కరీంనగర్ బ్రాంచ్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సంతోష్ మాట్లాడుతూ, పన్నుల నిర్వహణ, ఆడిట్ వ్యవస్థ, కార్పొరేట్ గవర్నెన్స్. బ్యాంకింగ్, పరిశ్రమలు ప్రభుత్వ రంగాల్లో సిఏ లు దేశ అభివృద్ధికి కీలకంగా సేవలందిస్తున్నారు. ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ బ్రాంచ్ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది అన్నారు. నూతన భవనం ద్వారా సెమినార్ హాల్స్, ట్రైనింగ్, కాన్ఫరెన్స్ రూమ్స్, సిఏ విద్యార్థుల కోసం లైబ్రరీ, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ నూతన భవన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం ఫిబ్రవరి 4న బుధవారం ఉదయం 6.00 గంటల నుండి పవర్ హౌస్ కాలనీ, హౌసింగ్ బోర్డ్, కరీంనగర్లో నిర్వహించనున్నారు. ఈ నూతన భవనం పూర్తయితే కరీంనగర్ తో పాటు పరిసర జిల్లాలైన మంచిర్యాల్, ఆసిఫాబాద్, సిద్ధిపేట నుంచి సిఏ లు విద్యార్థులు, వృత్తిపరులు లభి పొందనుండగా, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి ఇది ఒక కీలక కేంద్రంగా నిలవనుంది. ఐసిఏఐ ద్వారా శిక్షణ పొందిన చార్టెర్డ్ అకౌంటెంట్లు దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములుగా పనిచేస్తూ చట్టబద్ధమైన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు ఈ నేపథ్యంలో కరీంనగర్ బ్రాంచ్ పరిధిలో వేగంగా పెరుగుతున్న సిఏ లు, ఆర్టికల్ స్టూడెంట్స్, సిఏ విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన నూతన భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. సిఏ లు ప్రభుత్వ, ప్రైవేట్ లో శిక్షణ తీసుకొన్న పరీక్షలు మాత్రం మళ్ళీ ఈ బ్రాంచి లోనే రాయాలన్నారు. ఈ విలేకరుల సమావేశం లో చరణ్ జోత్ సింగ్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను పెంపు ప్లాన్‌తో కాంగ్రెస్ మోసం

**-పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, కబ్జాలే**

**-కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్**





**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాక ఇంటి పన్ను పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. కరీంనగర్ కిసాన్ నగర్‌లోమున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ 28, 29, 30, 35, 36 వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కిసాన్ నగర్, కాపువాడ మారుతీ నగర్‌లో జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశాలకు వేలాది మంది ప్రజలు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే ఇంటి పన్ను పెంచేందుకు కాంగ్రెస్ ప్రతిపాదనలు సిద్ధం చేసిందని చెప్పారు. 6 గ్యారంటీలు, మేనిఫెస్టో హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. మహిళలకు రూ.2500, స్కూటీలు, తులం బంగారం, పెన్షన్లు, ఉద్యోగాలు---ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. గత రెండేళ్లుగా మున్సిపాలిటీలకు, కరీంనగర్ కార్పొరేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నయాపైసా ఇవ్వలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఖజానాలో డబ్బులు లేవని చెబుతున్నారని గుర్తు చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి నిధులు ఎక్కడి నుంచి తెస్తుందని ప్రశ్నించారు. స్కు ్త డ్రైనేజీలో పడినట్టేనని వ్యాఖ్యానించారు. పొరపాటున గెలిస్తే కమిషన్ల కోసం కేంద్ర నిధులను దారి మళ్లిస్తారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు, కబ్జాలతో ప్రజలను అరిగోస పెట్టారని మండిపడ్డారు. జైలుకు వెళ్లినవారికే టిక్కెట్లు ఇచ్చిన పార్టీకి ఓట్లు వేస్తే ప్రజల ఆస్తులకే ముప్పని హెచ్చరించారు. కరీంనగర్‌లో జరిగిన అభివృద్ధి మొత్తం కేంద్ర నిధులతోనే జరిగిందని స్పష్టం చేశారు. తాగునీటి కోసం రూ.134 కోట్లు, తాజాగా మరో రూ.50 కోట్లు కేంద్రం నుంచి తీసుకొచ్చామని తెలిపారు. ఎన్నికల అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. తాను కరీంనగర్ కోసం తీసుకొచ్చిన నిధుల వివరాలతో బుక్‌లెట్ రూపొందించి 5 లక్షల కాపీలు ముద్రించి ఇంటింటికీ పంపిస్తున్నామని తెలిపారు. "నయాపైసా తీసుకురాలేదని ఆరోపించిన గంగుల కమలాకర్ మాట నిలబెట్టుకుని కరీంనగర్ వదిలి వెళ్లాలి" అంటూ సవాల్ విసిరారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే ప్రధాని మోదీ వద్దకు వెళ్లి మరిన్ని కేంద్ర నిధులు తీసుకొచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. బీజేపీ అభ్యర్థులపై అవినీతి ఆరోపణలు, కబ్జాల చరిత్ర లేదన్నారు. ప్రజల కోసం పోరాడిన వారినే గెలిపించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వాలని, నిజాయితీగా పనిచేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు.



# : మున్సిపల్ ఎన్నికల్లో 28వ వార్డులో జనసేన అభ్యర్థిగా మద్దర్ల కుమారస్వామి నామినేషన్

**మూడు దశాబ్దాలుగా ప్రజలకు సేవలు-సమస్యల పరిష్కారంతో ప్రజల్లో గుర్తింపు**

**అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల బరిలో కుమారస్వామి**




**జమ్మికుంట, ఫిబ్రవరి02 ( ప్రజాజ్యోతి ) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 28వ వార్డులో జనసేన పార్టీ తరఫున మద్దర్ల కుమారస్వామి నామినేషన్ దాఖలు చేశారు. గత 30 ఏళ్లుగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు ప్రజలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉంది. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలతో పాటు, పేదలు, మధ్యతరగతి ప్రజలకు సంబంధించిన అనేక వ్యక్తిగత సమస్యల పరిష్కారంలో కుమారస్వామి చురుకుగా వ్యవహరించినట్లు స్థానికులు మన్ననలు పొందారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పని చేసిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. బీ-పారం సమర్పించిన అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ, "గత మూడు దశాబ్దాలుగా ప్రజల మధ్యే ఉండి వారి కష్టసుఖాల్లో భాగస్వామిని. ఎన్నికల్లో గెలిస్తే 28వ వార్డు అభివృద్ధే ఏకైక లక్ష్యంగా పనిచేస్తాను" అని స్పష్టం చేశారు. జనసేన పార్టీ విధానాలకు అనుగుణంగా పారదర్శక పాలన, ప్రజా సమస్యలపై తక్షణ స్పందనతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కుమారస్వామికి మద్దతు ప్రకటించారు.

# మంచినీటి పైప్ లైన్ కు మరమ్మత్తులు

**ప్రజలకు ఎల్లవేళలా మంచినీరు అందిస్తా**

**సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి**



**ధర్మారం,ఫిబ్రవరి2(ప్రజా జ్యోతి న్యూస్):** గ్రామంలో ప్రజలకు మిషన్ భగీరథ,గ్రామపంచాయతీ పైపు లైన్ ల ద్వారా అందించే మంచినీటి సరఫరా లో ఏమైనా అంతరాయం జరిగితే నా దృష్టికి తీసుకురావాలని శాయంపేట గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం గ్రామంలో గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి ఆధ్వర్యంలో మిషన్ భగీరథ, గ్రామ పంచాయతీకి సంబంధించిన మంచినీటి పైప్ లైన్‌లలో ఏర్పడిన నీటి లీకేజీలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నాలుగు లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో తాగునీరు వృథా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ఇంకా మిగిలిన లీకేజీలను కూడా గుర్తించి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు పనులు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడల ఎంపిక పోటీలు ప్రారంభం



**చొప్పదండి, ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో సీఎం కప్ మండల స్థాయి క్రీడల ఎంపిక పోటీలను ఎంపీడీవో వేణుగోపాల్ రావు, సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కే. లింగయ్య ప్రారంభించారు. ఈ క్రీడా ఎంపిక పోటీలు కబడ్డీ,కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ విభాగంలో నిర్వహించారు. మండలంలోని రుక్మాపూర్, కాట్నపల్లి ఆర్నకొండ, రాగంపేట్,భూపాలపట్నం క్లస్టర్లు, చొప్పదండి మున్సిపాలిటీ నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ రావు మాట్లాడుతూ గ్రామం నుంచి గ్లోబల్ వరకు క్రీడాకారులు వెళ్లాలని ఉద్దేశంతోనే సీఎం కప్ నిర్వహిస్తున్నామని అన్నారు. అందరూ ఆటలాడుతూ తమ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ లింగయ్య మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం లాంటి క్రీడాకారులు గ్రామాల్లోనే ఉన్నారని వారిని వెలికి తీయాలని చెప్పారు. మండల యస్ జి ఎఫ్ సెక్రెటరీ కే.కృష్ణ మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు అసెంబ్లీ నియోజకవర్గస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్,ఎం. రాజ్ కుమార్,బి.రాజ్ కుమార్,ఈ. స్నేహలత,సుమన్,రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచాలి

**జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి వెంకటరమణ**



**చొప్పదండి ,ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, మాతా శిశు, పోషకాహారం ప్రోగ్రాం అధికారి సన జువేరియా, డిపిఓస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను, ప్రసూతి వార్డులను, లాబరేటరీ, మందుల గది తనిఖీ చేసి, రికార్డులు, రిజిస్టర్ లు, రిపోర్ట్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల లోనే కాన్పు కావాలని, సాదారన కాన్పుల ప్రాధాన్యత ను తెలియజేశారు. ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా ఉండాలని, రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అనూష , శ్రీ కీర్తన, సి హెచ్ ఓ వెంకటస్వామి, సూపర్వైజర్లు జి. శ్రీదేవి,జాకీర్ హుస్సేన్, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో వెంటనే స్పందించిన సర్పంచ్ -- కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**ముస్తాబాద్, జనవరి 2 ( ప్రజా జ్యోతి ):** గూడెం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తాటిపల్లి శంకర్ మరియు వార్డ్ మెంబర్లను గ్రామస్తులు విద్యుత్ స్తంభాలు కావాలని కోరగా, సమస్యపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు.గ్రామంలోని కుమ్మరం సమీపంలో అలాగే బీసీ కాలనీ ఈడుగురాళ్ల అంజయ్య ఇంటి వద్ద నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ చర్యతో ఆయా ప్రాంతాల ప్రజలకు ఎదురవుతున్న విద్యుత్ సమస్యలు తొలగి, గ్రామాభివృద్ధికి మరో ముందడుగు పడినట్లైంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటిపల్లి శంకర్ , వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్ ఆవునూరు ఎల్లం , లైన్మెన్ సత్తయ్య గారు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.గ్రామ సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపిన సర్పంచ్ గారికి, డైరెక్టర్ గారికి గూడెం గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# 14వ వార్డులో గుర్రాల స్వప్న శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం

## కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి) :** సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గతంలో కౌన్సిలర్గా ఉన్న సమయంలో 14వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించామని గుర్తుచేశారు. మరోసారి అవకాశం ఇస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి కాలం వెళ్లదీస్తోందని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు 420 హామీలు ఇచ్చి



మోసం చేశారని ఆరోపించారు. మహిళలకు హామీ ఇచ్చిన రూ.2500 ఇప్పటివరకు ఒక్క మహిళకూ అందలేదని, కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం అమలు చేయలేదని తెలిపారు. ఆటో డ్రైవర్లను రోడ్డుపాలుచేశారని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని చెప్పి హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

## ముస్తాబాద్‌లో కార్మికుల అవగాహన కార్యక్రమం



**ముస్తాబాద్, జనవరి 2**

ముస్తాబాద్ మండల కేంద్రంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం రోజున కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశంలో కార్మికులు మరియు కర్షకులు కష్టపడి పనిచేస్తే వారి జీవితాలతో చదరంగం ఆడుతున్నట్లు బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఉన్నాయని తీవ్ర విమర్శలు చేశారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ఉద్దేశంతో సంఘాలు పెట్టుకునే హక్కును కూడా హరిస్తూ, ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించడం ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు.ప్రత్యేకంగా 1996లో కార్మికులు పోరాడి సాధించుకున్న బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ చట్టానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటూ కార్మిక సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అన్యాయ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోబిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గీస బిక్షపతి,ముస్తాబాద్ మండల గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవ్, బాలకిషన్, దేవయ్య, చుంచు దేవయ్య, శంకర్, నరసింహులు, బాలయ్య, సుంచు శంకర్‌తో పాటు భవన నిర్మాణ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# హామీ ఇచ్చి మూడు రోజుల్లోనే నెరవేర్చిన ఎమ్మెల్యే

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపాలిటీ 15వ వార్డులో ప్రజలకు ఇచ్చిన హామీని



మూడు రోజులలోనే అమలు చేసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తన మాటకు కట్టుబాటును చాటుకున్నారు. 15వ వార్డు ప్రజల సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గాదాస్ మంజుల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడుగు పోచన్న కలిసి బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న పడహారి గోడకు గేటు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే చర్యలు చేపట్టి, కేవలం మూడు రోజుల వ్యవధిలోనే అక్కడ గేటు ఏర్పాటు చేయించారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ప్రజల సమస్యకు తక్షణ పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు 15వ వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎల్లప్పుడూ ముందుంటారని వారు పేర్కొన్నారు.

# వేములవాడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు





**వేములవాడ, జనవరి,2: ప్రజాజ్యోతి.** వేములవాడపట్టణం, లోని మున్సిపల్ 12 వార్డుకు చెందిన రామతీర్థం హరీష్-కృష్ణవేణి లు రాష్ట్ర ప్రభుత్వవిప్,ఆది.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. రాష్ట్రప్రభుత్వవిప్ఆదిశ్రీనివాస్వారికికండువాకప్పికాంగ్రెస్పార్టీలోకిఆహ్వానించారు..రానున్నఎన్నికల్లోకాంగ్రెస్పార్టీఅభ్యర్థులవిజయంకోసంకృషిచేయాలని,ప్రభుత్వవిప్,సూచించారు..గతపదిసంవత్సరాలలో గతప్రభుత్వంవేములవాడఅభివృద్ధినివిస్మరించిందనిఅన్నారు..వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులనుచూసికాంగ్రెస్ పార్టీఅభ్యర్థులకుఅండగాఉండాలని పిలుపునిచ్చారు.

# నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి హుండీ లెక్కింపు

## ఆదాయం 16.87 లక్షలు

**కొడిమ్యాల,ఫిబ్రవరి 02,(ప్రజాజ్యోతి):** మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఐదు రోజుల బ్రహ్మోత్సవాలకు



సంబంధించిన హుండీలను సోమవారం లెక్కించారు.హుండీల ద్వారా నగదు రూ.9,12,751 ఆదాయం లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.అలాగే మిశ్రమ బంగారం 29 గ్రాములు,మిశ్రమ వెండి 1 కిలో 300 గ్రాములు లభించినట్లు పేర్కొన్నారు.వివిధ సేవా టికెట్ల ద్వారా రూ.4,00,599,టెండర్ల ద్వారా రూ.3,74,000 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఈ మేరకు జాతర ద్వారా మొత్తం ఆదాయం రూ.13,13,350 కాగా, టెండర్ల ఆదాయం కలుపుకుని మొత్తం రూ.16,87,350 వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులుఎం.రాజమౌళి,కొడిమ్యాలపోలీసులు,ఆలయఅర్చకులు,సిబ్బంది,భక్తులు,ఆలయకార్యనిర్వాహణాధికారి వి. వెంకన్న పాల్గొన్నారు.

# ప్లేస్మెంట్ డ్రైవ్‌లో మెరిసిన నాచుపల్లి జేఎన్టీయూ

-110 మంది విద్యార్థులు ఎంపిక



కొడిమ్యాల,ఫిబ్రవరి 02,(ప్రజాజ్యోతి): మండలం నాచుపల్లి జేఎన్టీయూ కళాశాలలో వెర్టికల్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో వివిధ సంస్థల సహకారంతో సోమవారం ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు.రెండు దశల్లో జరిగిన ఎంపిక ప్రక్రియలో ఈఈఈ, ఎంఈ,ఈసిఈ శాఖలకు చెందిన 110 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.వీరిలో 71 మంది బాలికలు,39 మంది బాలురు ఉన్నట్లు సంస్థ హెచ్ఆర్--ఆపరేషన్స్ హెడ్ సబరీ తెలిపారు.ఎంపికైన విద్యార్థులు చెన్నై,బెంగళూరు,రేణిగుంట ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారని,వారికి సంవత్సరానికి రూ.2.40 లక్షల వరకు వేతనం అందించడంతో పాటు ఆహారం,వసతి,రవాణా సదుపాయాలు ఉచితంగా కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.నర్సింహ ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో కళాశాలలో మరిన్ని ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్,బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పన్ను బకాయిల వసూళ్ల పై దృష్టి సారించండి

- బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్- టి పి బి ఓ లు చైన్ మెన్ లకు బిల్డ్ నౌ లో శిక్షణ ఇవ్వాలి
- ప్రతి రోజు రూ.50 లక్షల పన్ను వసూళ్లు చేపట్టాలి




వరంగల్ సిటీ, ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి): నగర పరిధి లోని పన్ను బకాయిల వసూళ్ల పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమ అనంతరం వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు బిల్డ్ నౌ లో చైన్ మెన్ లతో పాటు నూతనంగా బాధ్యతలు చేపట్టిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లకు శిక్షణ ఇవ్వాలని, ఇంజనీరింగ్ అధికారులు గ్రీవెన్స్ లో వచ్చిన నల్లా లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను వారం లోగా క్లియర్ చేయాలని, నల్లా పన్నుల పెండింగ్ బిల్లులు వసూలు చేసే క్రమంలో భాగంగా ఫోన్ ద్వారా సమాచారం అందజేసి చెల్లించేలా ప్రోత్సహించాలని, రెవిన్యూ సిబ్బంది ప్రతి రోజు కనీసం రూ.50 లక్షలు వసూళ్లు చేపట్టాలని, శని, ఆది వారాలలో కూడా క్షేత్ర స్థాయిలో పన్నులను సేకరించాలన్నారు. రాబోవు రెండు మాసాలు సెలవులు లేకుండా వసూళ్లపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. నగర పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాల్సిన పన్ను బకాయిలను వసూలు చేసేలా డిప్యూటీ కమిషనర్ లు ప్రత్యేక దృష్టి సారించాలని ఇందు కోసం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు సమాచారం అందజేసి పన్ను వసూళ్లు చేయాలని, నగరంలో ఉన్న సెల్ టవర్ ల బకాయిలు రూ. 6 కోట్ల 50 లక్షల వరకు పెండింగ్ లో ఉన్నాయని అట్టి వసూళ్లను సంబంధిత ఏజెన్సీ లనుండి వసూలు చేయాలని, రాబోవు 2 నెలల పన్ను వసూళ్లను చేపట్టడానికి వీలుగా ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి వసూళ్లు చేపట్టేలా చూడాలని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల తీరు ఆశాజనకం గా లేదని అట్టి వసూళ్ల పై దృష్టి సారించాలని, 25 శాతం పెనాల్టీ మాఫీ ప్రక్రియను వేగవంతంగా చేపట్టి వాటి బకాయిలు చెల్లించేలా చూడాలని అన్నారు. ఆర్ ఐ లు రూ.50 వేలకు పైబడి బకాయిలు ఉన్న వారి జాబితాను తయారు చేసుకొని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వసూలు చేపట్టాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ ఐ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్,ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య,టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ మ్యాపింగ్ లో వేగం పెంచాలి - అదనపు కలెక్టర్ బెన్షాలోమ్



కొడకండ్ల, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి) : జిల్లా అదనపు కలెక్టర్ బెన్షలోమ్ సోమవారం కొడకండ్ల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ సవరణ సర్వే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం లో భాగంగా ఫాం 6 , ఫాం 7, ఫాం 08 సంబంధించిన దరఖాస్తుల వివరాలను తెలుసుకున్నారు. ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని సూచించారు. ల్యాండ్ రి సర్వే లో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా రామవరం, నర్సింగాపురం గ్రామాలు ఎంపికైనందున ల్యాండ్ సర్వే పై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ రికార్డ్స్ ఏడి, తహసిల్దార్ కోలా చంద్రమోహన్, ఆర్ ఐ, డిఐ, మండల సర్వేయర్, సూపర్వైజర్స్, బిఎల్వోలు, అటెండర్ పాల్గొన్నారు.

# చెక్ పోస్టులను పరిశీలించిన

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 2. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన రెండు చెక్‌పోస్టులు కుందుర్ పల్లి మరియు బాంబులగడ్డ చెక్ పోస్ట్ ను మరియు పోలింగ్ స్టేషన్లను, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ ను,జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ గారు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా చెక్‌పోస్టుల వద్ద అమలులో ఉన్న కట్టుదిట్టమైన బందోబస్తు, వాహనాల తనిఖీలు, భద్రతా చర్యలను పరిశీలించారు. అలాగే పోలింగ్ బూత్‌ల వద్ద చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించి, శాంతిభద్రతలకు భంగం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.

# పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించి

జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి) : పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పక్కా కార్యాచరణ పెట్టుకొని బాగా ప్రిపేర్ అవ్వాలని, మంచి మార్కులు సాధించి జిల్లాకు పేరు తేవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ లోని బాలుర సాంఘిక సంక్షేమ పాఠశాలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు వారి ప్రిపేరేషన్ ఎలా జరుగుతుందని, ఇప్పటివరకు జరిగిన పరీక్షల్లో ఎలా మార్కులు వచ్చాయాని, ఏ ఏ సబ్జెక్ట్ లను ఎంత వరకు చదవడం పూర్తి చేశారు తదితర వివరాలని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుండి అస్సలు సమయాన్ని వృధా చెయ్యద్దని ప్రతీ సబ్జెక్ట్ పైన పట్టు సాధించి మంచి మార్కులు తెచ్చుకొని జిల్లా కి మంచి పేరు తీసుకరావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం కిచెన్ గది లోకి వెళ్లి వంట సరుకులను, కూరగాయలని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి ఎలా ఉంది భోజనం అని, మెనూ ప్రకారం వండుతున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఘనపూర్ ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

